# 139. (279)

"ఇక కాలము బహుకొంచెముగా ఉన్నది
వచ్చుచున్నవాడు ఆలస్యము చేయకవచ్చును"హెబ్రీ 10:37

పల్లవి: కొంత సమయమే మిగిలినది క్రీస్తేసు ప్రభువు తిరిగివచ్చున్ లేశమైనను జాగుచేయడు

1. ప్రభు వచ్చువరకు కనిపెట్టుము నిశ్చయముగా ఆయన వచ్చును
   ప్రభురాక నెవరు ప్రేమింతురో వారిని ప్రభువు కొనిపోవును ॥కొంత॥

2. ఆయన రాకడ సమీపము సహవాసములో నిలిచియుండి
   ప్రభు వాక్యమునకు లోబడియు ఆయన కొరకై కనిపెట్టెదం ॥కొంత॥

3. అడుగంటుచున్నది ఆత్మీయత అందరి ప్రేమలు చల్లారెగ
   కన్నులు తెరచి మేల్కొనుడి విడువబడిన మీ గతి యేమగున్ ॥కొంత॥

4. తమ స్వంత పనులలో విశ్వాసులు కొందరు నిద్రించు చున్నారుగా
   మేల్కొను వారెత్తబడెదరు విడువబడిన వారి గతియేమగున్ ॥కొంత॥

5. నోవహు కాలమున్ స్మరియింతము సమస్తమును దిద్దుకొని
   విడుదల దిన మాసన్నమాయె విమోచనా విశ్రాంతి నిచ్చు ॥కొంత॥